TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 34 ఆదివారం, మార్చి 01, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## కాకినాడ జిల్లాలో భారీ పేలుడు..

# 21 మంది మృతి..?



**కాకినాడ జిల్లా :** ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం-జి.మే డుపాడు మధ్య భారీ పేలుడు సంభవించింది. ఒక బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో 18 మందికిపైగా మరణించినట్లు సమాచారం. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది.ఘటనా స్తలంలో ఇంకా భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రమాద స్థలంలో ఇంకొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇది స్తానికుల నుంచి అందిన ప్రాథమిక సమచారం. అయితే, మృతులు, క్షతగాత్రుల విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు పొలాల్లోకి ఎగిసిపడ్డాయి. అక్కడ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు సమయంలో అక్కడ 20 మందికిపైగా కార్మికులు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ప్రభావంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ఇంకా పేలుడు కొనసాగుతోంది. పరిమితికి మించి బాణాసంచా తయారు చేయడం వల్లే ఈ ఘటన అని ప్రాథమిక అంచనా.స్థానిక పెదపూడి రోడ్డులోని పొలాల్లో అడపా నాని కుటుంబ సభ్యులు ఒక బాణాసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. పేలుడు పదార్థాలు అక్కడే ఉండటంతో మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మంటలు అదుపులోకి తేవడం కష్టంగా మారింది. భారీ పేలుడు శబ్దాలు రావడంతో స్తానికులు భయాందోళనకు గురయ్యారు.

## దేశవ్యాప్తంగా HPV వ్యాక్సినేషన్

### ప్రారంభించిన ప్రధాని మోదీ




**న్యూ ఢిల్లీ :** దేశంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం నేడు ఒక చారిత్రాత్మక అడుగు వేస్తోంది.ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) బారి నుండి బాలికలను రక్షించేందుకు ఉద్దేశించిన ఉచిత న్గాఎ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా పంపిణీ కార్యక్రమం (ఫిబ్రవరి 28, శనివారం) దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ బృహత్తర వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు.ప్రధాని మోదీ అజ్మీర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇంకా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

## విద్యా కమిషన్ సిఫారసులతో

# పేద విద్యార్థులు విద్యకు దూరం



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు.పేద విద్యార్థులు విద్యకు దూరం..విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులకు అవమానం..ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణ ఉంటుందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి (జవీ =వఝుత్‌ష్ట్ర =వసఎ) వ్యాఖ్యా నించారు. మార్చి 4వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ సమావేశం నిర్వహణపై కొన్ని విమర్శలు వచ్చాయని.. కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. ఇవాళ (శనివారం) సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సీఎం రేవంత్‌రెడ్డి సవరావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రణాళికాబద్ధంగా జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్‌లుగా విభజించామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని.. ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో తెలంగాణ.. దేశానికే ఆదర్శంగా ఉండాలని.. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.శాఖలపై అవగాహన ఉండాలి..'సేవా రంగంలో వస్తున్న పెను మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. శాఖలపై ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన ఉండాలి. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు.. అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు. ప్రతి శాఖకూ సొంత భవనం ఉండాలి.. బడ్జెట్ ప్రతిపాదనలో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ప్రతి శాఖ దృష్టి పెట్టాలి.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. సర్వీస్ సెక్టార్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి.. ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులూ జరిగేలా చూడాలి. ఈ ఫైల్ విధానం ఉండాలి. నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు , పెట్టుబడులు గ్రౌండ్ కావాలి. పాత కాలం సర్వర్లను అప్‌డేట్ చేసుకోవాలి. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి.. ఇందులో సాంకేతికతను వినియోగించుకోవాలి. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టాలి. ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితినిని మార్చబోతోంది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి..మూసీనది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 'డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి. నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించాలి. వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాం. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు మెరుగుపడాలి. ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి. ప్రతి సెక్రటరీ తమ శాఖలల్లో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు జరగబోతుంది. జూన్ 2వ తేదీ వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2వ తేదీ తెలంగాణకు పండుగ.. పండుగను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. ప్రతి అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి.. మినహాయింపులు ఉండవు. శాఖల మధ్య ఉండాలి. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోకాపేటలో రాజశ్యామల ఆలయాన్ని

### ఖాళీ చేయించేందుకు యత్నం.



**రంగారెడ్డి, ఫిబ్రవరి 28:** కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసులు చేరుకున్నారు. దీంతో ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటనపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) ఉదయమే మాజీ మంత్రి ఆలయం వద్దకు చేరుకున్నారు. పీఠం నిర్వాహకులను భయాందోళనలకు గురిచేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చడం తప్ప మరో పని లేదని ఆయన మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చారని.. ఇప్పుడు హైదరాబాద్‌లో శారదా పీఠం కూలుస్తున్నారని ఫైర్ అయ్యారు. మైనింగ్ కోసం సీఎం మేనల్లుడికి భూములు కేటాయించారని, సీఎం అల్లుడికి ఇవ్వడానికి 17 ఎకరాలు దొరికాయని ఆయన అన్నారు. శారదా పీఠానికి కేటాయించిన రెండు ఎకరాలు ఎందుకు లాక్కుంటున్నారని ప్రశ్నించారు. రాత్రి 11 గంటలకు పోలీసులు, ఎమ్మార్వో వచ్చారని.. తాను ఉదయం 8 గంటలకే స్థలానికి చేరుకున్నానని హరీశ్ రావు చెప్పారు. తాను వచ్చేసరికి పోలీసులు, ఎమ్మార్వో, ఆర్ఐ వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ హయాంలో మఠానికి భూములు కేటాయించారనే కక్షతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. సీఎంకు దేవుడు మీద నమ్మకం లేకపోవచ్చుని.. మంత్రి శ్రీధర్ బాబు అయినా చెప్పాలి కదా అని ప్రశ్నించారు. ఇక్కడ పూజలు చేయొద్దని పోలీసులు ఎలా ఆపుతారు అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ మద్యం కేసుతో రాజకీయంగా నష్టపోయాం

### కానీ చివరికి గెలిచేది సత్యమే



**హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం కేసు కారణంగా గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా తీవ్రంగా నష్టపోయిందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్షతో అల్లిన కుట్ర అని, దీని వల్ల పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరగడం పట్ల స్పందిస్తూ, త్వరలోనే తమ పార్టీ నేతలపై ఉన్న మిగతా అబద్ధపు కేసులు కూడా వీగిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మద్యం కుంభకోణం అనే పేరుతో ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, తెలంగాణలో బీఆర్ఎస్ ను బలహీనపరచడానికి ప్రత్యర్థి పార్టీలు దీనిని ఒక అస్త్రంగా వాడుకున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు బాధ్యతారహితంగా చేసిన ఆరోపణల వల్ల ప్రజలు తప్పుదోవ పట్టారని ఆయన పేర్కొన్నారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని, కానీ ఈ లోపు జరిగిన ప్రచారం వల్ల పార్టీకి కోలుకోలేని రాజకీయ నష్టం జరిగిందని ఆయన వివరించారు.నేటి రాజకీయాల్లో సాక్ష్యాల కంటే ఆరోపణలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, న్యాయ ప్రక్రియ కంటే మీడియాలో వచ్చే కథనాలే ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. అయితే, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని, కవితపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ కూడా ఈ అంశంపై స్పందిస్తూ, తమ పార్టీ అధినేత కేసీఆర్ ముందుగా చెప్పినట్లుగానే కవిత ఈ కేసు నుండి 'కడిగిన ముత్యంలా' బయటకు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా వంటి నాయకులపై పెట్టిన కేసులు కూడా రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు.

## 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన

# తెలంగాణ ప్రభుత్వం




**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ దిశగా తెలంగాణ ప్రభుత్వం శనివారం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా న్గాఎ వ్యాక్సినేషన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టాం. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం' అని అన్నారు.

## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను

# దిగజార్చుతోంది

- ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు 'ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెంపై విరుచుకుపడ్డారు."భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్?లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'మరోవైపు 'మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు.కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. 'మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు.

# మార్చ్ 2 న పున్నమ కామ దాహనం 3 న హోలీ పండగ జరుపుకోవాలని.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ రాష్ట్ర పిలుపు మేరకు పున్నమ కామదహనం మార్చ్ 2-03-2026 సోమవారం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో పున్నమ కామాదాహనం నిర్వహించాలి మరుసటి రోజు మంగళవారం 3-03-2026 హోలీ పండుగ జరుపుకోవాలి చంద్రగ్రహణం ప్రభవం ఉంటుంది కాబట్టి గ్రహణం కంటే ముందే పూర్తి చేసుకోవాలి విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ బజరంగ్ దళ్ కో-కన్వీనర్ భీమేష్ వారు మాట్లాడుతూ కావున రంగుల పండగని మం”01-00 గంటల వరకు భోజనాలు పూర్తి చేసుకోవాలి గ్రహణం మం”03-20 ని “ల నుండి రా “6-47 వరకు ఉంటుంది కావున గర్భిణీ స్త్రీలు జాగ్రత్త పాటించవలెను తిరిగి రాత్రి 07-00 గంటల తరువాత మళ్ళీ భోజన,ఫలహారం చేసుకోవచ్చు వారు సూచించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, సహా సంయోజక్ శివ, గోరక్ష సంయోజక్ అనిల్, లింగం, శ్రీను,మనికంత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు-- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం.







**సంగారెడ్డి, ఫిబ్రవరి 28,మన మహతి న్యూస్ ..**

.హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడీఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ-2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీత మాధుని తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించి ంది.ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ -- ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడిందిప్రమాణ-2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

# సైన్స్ ప్రాజెక్టులతో అలరించిన శ్రీ చైతన్య విద్యార్థులు




**ముస్తఫా నగర్ :** శ్రీ సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ముస్తఫా నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగింది. దీనిలో విద్యార్థులు చక్కని ప్రాజెక్టులతో అంద రినీ అలరించారు. గాలితో విద్యుత్ ఉత్పత్తి చేయడం. క్రూడ్ ఆయిల్ ని శుభ్రపరచి పెట్రోల్ గా తయారు చేయడం. మిస్సైల్స్ తయారు చేయడం. ఇలా ఎన్నో ప్రాజెక్టులతో విద్యార్థులు తమ ప్రతి భను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర్లు గారు రిటైర్డ్ లెక్చ రర్ అండ్ అడ్వకేట్ ఈ కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారిని బావి భారత సైంటిస్టులగా తయారు చేయవచ్చని దానికి చిన్ననాటి నుండే శ్రీ చైతన్య వేదికని కొని ఆడారు. పాఠ శాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ సృజనాత్మక శక్తి పెంపొ ఒదించడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందుంటుందని తెలిపారు. సైన్స్ ఎక్స్పోనీ తిలకించిన శ్రీ చైతన్య డైరెక్టర్ శ్రీవిద్య గారు చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ గారు డీజీఎం చేతన్ మాధుర్ గారు విద్యా ర్థులను దానికి సహకరించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కోఆర్డినేటర్ కృష్ణారావు గారు డీన్ ప్రవీణ్ గారు ప్రైమరీ ఇన్చార్జి వినీత గారు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ ప్రాజెక్టులను తిలకించి అనేక సైన్స్ విషయాలను తెలుసుకొని ఆనందించారు. తయారుచేసిన విద్యార్థులను అభినందించారు.

# రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం.



**సంగారెడ్డి, ఫిబ్రవరి 28,మన మహతి న్యూస్ :** దేశ అభివృద్ధి, యువత భవిష్యత్తు దృష్ట్యా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలని టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల పాటు కొనసాగిన యూపీఏ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక భద్రత కల్పించిందన్నారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ వ్యవస్థలను జవాబుదారీగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, రాజకీయంగా ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోయే పరిస్థితి ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, రాహుల్ గాంధీలదని గుర్తు చేశారు.

అలాగే దేశ నిర్మాణంలో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని, నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణంతో పాటు ఇక్రిశాట్, బిహెచ్ఈఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్, ఐడీపీఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెలంగాణ ప్రాంతంలో స్థాపించారని వివరించారు.యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే నేటి యువతకు రాజకీయంగా అవకాశాలు విస్తరించాయని అన్నారు. ఐటీ రంగాభివృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలే పునాది అని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో దేశం ఉద్యోగ, వ్యవసాయ, ఆర్థిక రంగాల్లో మరింత పురోగతి సాధించాలంటే రాహుల్ గాంధీని దేశ ప్రజలు ప్రధానిగా ఎన్నుకోవాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.

# కచ్చితత్వంతో కూడిన కంటి చూపుతో - - రోడ్డు ప్రమాదాలకు చెక్

**- “అరైవ్ అలైవ్ -- 2026” రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ -- జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**





**సంగారెడ్డి,ఫిబ్రవరి 28,మన మహతి న్యూస్ :**

“అరైవ్ అలైవ్ -- 2026” రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణపై చైతన్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఇందులో భాగంగా బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహించగా, కంటి చూపులో లోపాలు ఉన్న 140 మంది డ్రైవర్లకు ఈ రోజు (28.02.2026) జిల్లా పోలీసు కార్యాలయంలో సంగారెడ్డి సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్పీ గారి చేతులమీదుగా కళ్లద్దాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, కచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాల ని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచిం చారు.డిఫెన్సివ్ డ్రైవింగ్ అంటే ఎదుటి వాహనదారుల నుంచి ప్రమాదం ఎదురైన సందర్భంలో ఎలా స్పందించాలో అవగాహన కలిగి, నిర్దిష్ట లేన్‌లో, నియంత్రిత వేగంతో వాహనం నడపడం అని వివరించారు.డ్రైవర్లు తమ వాహనాల స్థితిని తరచూ తనిఖీ చేసుకోవాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడప రాదని హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిస రిగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ రెడ్డి, రాము నాయుడు, సుమన్ కుమార్, ఎస్ఐలు రాజేష్ నాయక్, సోమేశ్వరి సబ్-డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి: ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్**



**మన మహతి న్యూస్ పాల్వంచ** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాల్వంచ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గత మూడు రోజులుగా పాఠశాలలో డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చివరి రోజు విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, సైన్స్ బోధనోపకరణాలను ప్రదర్శించారు. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి ప్రశంసించారు.

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని, కష్టమైన విషయాలను ఇష్టంగా చదివి మంచి గ్రేడ్ పాయింట్లు సాధించి కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత ఇంటర్మీడియట్ సీట్లు పొందాలని సూచించారు.కార్యక్రమానికి పీఎంఆర్సి భద్రాచలం ఏసీఎంఓ రమేష్, ఏటిడిఓ దమ్మపేట ఎస్. చంద్రమోహన్ అతిథులుగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు.కార్యక్రమం ముగింపులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.భద్రు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. నిత్యజీవితంలో సైన్స్ పాత్రను ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలని, భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.గత మూడు రో జులుగా సైన్స్ ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఉమాదేవి, కె. రామనాథం, బి. అనిత, డి.స్వామి, వి.సోమ్లా తదితర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నాం

# రేడియంట్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.



**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

స్థానిక రేడియంట్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఎక్స్పో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని మక్తల్ ఎం ఈ ఓ ఖాజా అమీరుద్దీన్ ప్రారంభించి విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ చూసి అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్,విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందంతో కలిసి సందర్శించడం జరిగింది, అలాగే ఇట్టి కార్యక్రమంలో రేడియంట్ పాఠశాల కరెస్పాండంట్ అంజిరెడ్డి డైరెక్టర్ బాల్ రెడ్డి ప్రిన్సిపాల్ బాల్ రాజ్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి.

**- న్యూ శాంతినికేతన్ ప్రిన్సిపల్ భీమ్ రెడ్డి..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.** నియోజకవర్గం. జక్లేర్ గ్రామం.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని న్యూ శాంతినికేతన్ ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి అన్నారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో మాట్లాడారు.విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనలపై దృష్టి సారించాలని,సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,చిన్ననాటి నుంచే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అంతకుముందు విద్యార్థులు తమ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్రాశీ,మహేష్ గౌడ్,అరుణ, ప్రభావతి,రాధిక,లక్ష్మి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగం సంపాదించిన మాసన్నోళ్ల లక్ష్మి కి ఘన సన్మానం.



**మన మహతి. న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.** మక్తల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాసన్నోళ్ల రమేష్ కూతురు మాసన్నోళ్ల లక్ష్మీ ఇటీవల ప్రకటించిన స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా లో జూనియర్ అకౌంటెంట్ ఉద్యోగానికి సెలెక్ట్ కావడంతో ఆమెను గ్రామస్తులు మరియు పాఠశాల బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవితేజ మాట్లాడుతూ గ్రామం నుండి మొదటిసారిగా బ్యాంకు ఉద్యోగం సంపాదించిన లక్ష్మిని యువకులు మరియు విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు.పేద కుటుంబానికి చెందిన రమేష్ తన కూతురును ఉన్నత చదువులు చదివించి బ్యాంకు ఉద్యోగం సాధించుటలో చాలా కృషి ఉందని, ఈ విషయం గ్రామానికే గర్వకారణం అని కొనియాడారు.తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ చిన్న గ్రామం అయినటువంటి ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యను మక్తల్ పట్టణం లో ఉన్నత విద్యను అభ్యసించి దేశంలో పెద్ద బ్యాంక్ అయినటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం సంపాదించడం ఆషామాషి కాదని విద్యార్థి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆమె బ్యాంకు ఉద్యోగాన్ని సాధించిందని, లక్ష్మి సాధించిన ఉద్యోగం ఆమెకు వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా గ్రామానికి కూడా మంచి పేరు తీసుకొచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేష్, సెక్రటరీ సాయినాథ్,గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, సిద్దు, కోళ్ల వెంకటప్పబురదాన్నోళ్ల బన్నప్ప,రాజు, వియేఓ విజయలక్ష్మి ,ఉపాధ్యాయురాలు పావని,అంగన్ వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత ను వెలికి తీయాలి.



**యువజన నాయకుడు తాయప్ప** మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.మందిపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన నేషనల్ సైన్స్ డే యువజన నాయకుడు (పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు) తాయప్ప మాట్లాడుతూ సర్ సివి రామన్ జీవిత చరిత్రను వివరించి రామన్ ఎఫెక్ట్ గురించి వివరించాడు విద్యార్థులకు వారి యొక్క సృజనాత్మకతను వెలికి తీసే దిశగా ప్రయోగాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ప్రయోగాలకు గాను బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ సార్ శ్రీదేవి వెంకటలక్ష్మి మేడం అదేవిధంగా మదిపల్లి గ్రామ యువజన నాయకులు తాయప్ప అనిల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును ఆన్లైన్‌లో నమోదు చేయండి -- నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు అండగా నిలవండి

**- మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో అధికారులకు ఎస్పీ పరితోష్ పంకజ్ సూచనలు..**








**సంగారెడ్డి, ఫిబ్రవరి 28, మన మహతి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్, ఎబ్‌బిడబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని, అవసరమైతే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్‌లో నమోదు చేసి, ఫిర్యాదిదారులతో మర్యాదగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకోవాలని, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిఘా పెంచి తరచూ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. బ్లూకోల్ట్స్, నైట్ పట్రోలింగ్ సిబ్బంది 'పాపిలోన్ డివైస్'లను వినియోగించి అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్‌ప్రింట్లు సేకరించాలని తెలిపారు. నేరాల అదుపు, ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, పరిశ్రమలు, ధాబాలు, పెట్రోల్ బంకులు తదితర కీలక ప్రదేశాల్లో కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే తమ పోలీసు స్టేషన్ సిబ్బంది చేసిన మంచి పనులను గుర్తించి ప్రశంసాపత్రాలకు సిఫారసు చేయాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు.అనంతరం ఎస్‌హెచ్‌ఓ వాహనాలను తనిఖీ చేసిన ఎస్పీ, ప్రతి వాహనానికి రెగ్యులర్ సర్వీసింగ్ నిర్వహించి పూర్తి స్థాయి పనితీరులో ఉండేలా చూడాలని డ్రైవరులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సీహెచ్ రఘునందన్ రావు, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గం - ఇబ్రహీంపట్నం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన

**మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు!**

**న మహతి ప్రతినిధి:బ్రమరాంబ**

**ఇబ్రహీంపట్నం న్యూస్:మార్చి.1**





ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు భాగంలో ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 41,954 మందికి రూ.18.07 కోట్ల పింఛన్ల సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కూటమి నేతలు శనివారం లబ్ధిదారులకు అందజేశారు.రెడ్డిగూడెం మండలంలో 7,125 మందికి రూ.3,03,84,000లు, మైలవరం మండలంలోని 9471 మందికి రూ.4,07 ,96,000లు,విజయవాడ రూరల్ మండలంలోని 6,957 మందికి రూ.3,02,93,500లు, జి.కొండూరు మండలంలోని 8,472 మందికి రూ.3,61,65,000లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4,719 మందికి రూ.2,02,16,500లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,210 మందికి రూ.2,28,52,000లు మంజూరయ్యాయి. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 51.మందికి స్పౌజ్ కేటగిరి కింద మార్చి నెలకు నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయతతో పెన్షన్ల పంపిణీ చేసిన - కొలికపూడి

**పెన్షన్ దారులకు ఒకరోజు ముందే పెన్షన్లు పండగ!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:మార్చి.1**





ఉదయం తిరువూరు మండలం,గానుగపాడు గ్రామంలో పర్యటించి లబ్ధిదారులకు ఇంటింటికి తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు పంపిణీ చేసిన శాసన సభ్యులు.మార్చి 1.వ తేదీ ఆదివారం కావడంతో,ఫిబ్రవరి 28.వ తేదీ మార్చి నెల పెన్షన్ పంపిణీ చేసిన శాసనసభ్యులు ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని పెన్షన్ మొత్తాన్ని పెంచి ప్రతి నెల 1.వ తారీఖున లేదా ఒకరోజు ముందుగానే పెన్షన్లు ఇవ్వడం వలన సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు మరియు బలహీనులు,వితంతువులు మరియు వికలాంగుల కష్టాలను తగ్గించడానికి,గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమ చర్య ఈ విస్తృత లక్ష్యాన్ని సాధించడానికి, సవాలుతో కూడిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ఎక్కడ ఇబ్బంది లేకుండా పెన్షన్లు అనుకున్న సమయం కంటే ముందే ఇవ్వడం జరుగుతుందని తెలియజేసిన శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,యువకులు, గ్రామ ప్రజలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను సన్మానించిన రైల్వే బోర్డు సభ్యుడు వై శ్రీనివాస్, కార్పొరేటర్ సింగర హరిహరన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం నగరంలోని 55వ డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై మేయర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడ్ గణేష్ ను సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.యు.సి.సి సభ్యుడు, మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి మరియు 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర హరిహరన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 55వ డివిజన్‌లో రెండు సంవత్సరాల క్రితమే రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. జనాభా పెరిగిన నేపథ్యంలో అదనంగా మరో రూ.50 లక్షలు మంజూరు చేసి మొత్తం రూ.1 కోటి వ్యయంతో మినీ ఫంక్షన్ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.అదేవిధంగా డివిజన్‌లో కోతులు, కుక్కల సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ ద్వారా వాటిని పట్టించి దూర ప్రాంతాల్లో విడిచిపెట్టే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మేయర్ మూడ్ గణేష్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, కోతులు--కుక్కల సమస్యపై అధికారులతో చర్చించి ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం.

**- పదవి విరమణ పొందుతున్న అధికారులు ధశరత్ ఎస్ఐ, యాదగిరి ఏఎస్ఐ లను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు.**






**సంగారెడ్డి, ఫిబ్రవరి 28,మన మహతి న్యూస్ :**
ఈ రోజు తేదీ: 28.02.2026 నాడు ధశరత్ ఎస్ఐ, యాదగిరి ఏఎస్ఐ పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు పదవి విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..ధశరత్, ఎస్ఐ -- (1983) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్ధవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. స్టేషన్ హౌస్ అధికారిగా ఇంద్రకరణ్, మునిపల్లి, వట్‌పల్లి, నాగల్‌గిద్ద పోలీసు స్టేషన్‌లలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు.యాదగిరి, ఏఎస్ఐ -- (1992) సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌లలో సాధారణ విధులతో పాటు క్రైమ్ డ్యూటీలు నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని తెలిపారు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొంది అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ హోదాకు చేరడం వారి ప్రతిభకు నిదర్శనం అన్నారు.ధశరత్ ఎస్ఐ, యాదగిరి ఏఎస్ఐలు పోలీసు శాఖకు అందించిన సేవలు మారులేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా మిగిలిన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఎఆర్ డియస్పీ నరేందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ అశోక్, మోహనప్ప, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ఐ లు రాజశేఖర్, డానియెల్ మరియు రిటైర్డ్ అవుతున్న ల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ పట్టణంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పరిశీలించారు. శనివారం. రోజున.ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ఈ సందర్భంగా అధికారులకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. దాదాపుగా చివరి దశకు చేరుకున్న పనులను మరింత వేగం పెంచి త్వరగా పనులను పూర్తి చేయాలని అన్నారు. వచ్చే డిసెంబర్ నాటికి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనుల్లో వేగం పెంచాలని మంత్రి సూచించారు.పూర్తిగా వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం లక్షంగా ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే పనుల్లో మరింత వేగం పెంచాలని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్షమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, జి. లక్ష్మారెడ్డి, బి. గణేష్ కుమార్,గోవర్ధన్, యగ్నేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేత -- పేదలకు న్యాయం చేయాలి



**ఖమ్మం** నగరానికి ఆనుకొని ఉన్న వెలుగుమట్ల ప్రాంతంలో భూదాన్ భూములుగా ఉన్న సుమారు 62ఎకరాలలో, అందులో 33ఎకరాల భూమిలో ప్రతి పేద కుటుంబం సుమారు 100 గజాల చొప్పున గుడిసెలు, చిన్న ఇళ్లు నిర్మించుకొని దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా నివసిస్తున్నారు. సరైన మౌలిక వసతులు లేకుండా -- విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి సదుపాయాలు లేకుండా -- ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం మారి ఇంకొక ప్రభుత్వంవచ్చిన, ఈ పేదల సమస్యకు శాశ్వత పరిష్కారం రాలేదు. పేదలకు ఇళ్లు ఇస్తామని, గిరిజనులకు భూములు కేటాయిస్తామని, మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామని చెప్పిన హామీలను నమ్మి ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. కానీ ఇటీవల భారీ పోలీసు బలగాలతో, సుమారు 100 జెసిబిలతో రెండు రోజులపాటు జరిగిన చర్యల్లో దాదాపు 600 ఇళ్లు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరం.ఈ కుటుంబాలు అప్పు సప్పు చేసి, రూపాయి రూపాయి కూడబెట్టుకొని నిర్మించుకున్న గుడిసెలే వారి జీవితాధారం. వేసవిలో రేకుల కింద మండే ఎండను భరిస్తూ, దోమలు, పాము పురుగుల మధ్య జీవిస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న పేదలపై ఈ విధమైన చర్యలు మానవత్వానికి విరుద్ధం.
ఇదే ఖమ్మం నగరానికి సమీపంలోని లకారం చెరువు ప్రాంతంలో సుమారు 99 ఎకరాల భూమిలో ఇప్పుడు ఎన్ని ఎకరాలు మిగిలింది మేము ప్రశ్నిస్తున్నాంసంపన్నులు నిర్మాణాలు చేస్తే అది చట్టబద్ధం, పేదలు చిన్న గుడిసెలు కట్టుకుంటే అది అక్రమమా? అనే ఆవేదన మాలో వ్యక్తమవుతోంది.
పేద కుటుంబాలకు కనీసం 100 గజాల స్థలం కూడా దక్కకపోతే, వారి పిల్లల భవిష్యత్తు ఏమవుతుంది? అద్దెల భారంతో, అస్థిర జీవనంతో వారు ఎలా ముందుకు సాగగలరు? పేదలను కాపాడాల్సిన ప్రభుత్వమే వారి ఆశలను నిరాశలుగా మార్చితే ప్రజాస్వామ్యానికి అర్థం ఏమిటి?
ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రభుత్వం వెంటనే స్పందించి -వెలుగుమట్లలో నివసించిన పేద కుటుంబాలకు అదే స్థలంలో లేదా సమీప ప్రాంతంలో శాశ్వత గృహాలు నిర్మించి ఇవ్వాలి.కనీసం 100 గజాల స్థలాన్ని ప్రతి కుటుంబానికి హక్కుగా కేటాయించాలి.మౌలిక వసతులు (విద్యుత్, తాగునీరు, రోడ్లు) కల్పించాలి.బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలి.ప్రభుత్వం తక్షణమే పేదలకు న్యాయం చేయకపోతే, భవిష్యత్తులో జరిగే ప్రజా ఉద్యమాల్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం చురుకుగా పాల్గొంటుందని స్పష్టంగా తెలియజేస్తోంది.పేదల కన్నీరు తుడవాల్సిన సమయం ఇది. పేదల పక్షాన నిలబడే పరిపాలనే నిజమైన ప్రజా పాలన.
ఇట్లు,మోహన్ సింగ్ నాయక్‌రాష్ట్ర అధ్యక్షుడుఆల్ ఇండియా బంజారా సేవా సంఘంబస్కినాయక్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం

# పాల్వంచ స్వాతి స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**మన మహతి న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని స్వాతి స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలను డైరెక్టర్లు నీలిమ చౌదరి, శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ మోడల్స్ రూపొందించి ప్రదర్శించారు. తమ సృజనాత్మకత, పరిశోధనా దృక్పథంతో రూపొందించిన నమూనాలు అందరినీ అబ్బురపరిచాయి.
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రైల్వే కూలి లతో జగ్గారెడ్డి





**సంగారెడ్డి, ఫిబ్రవరి 28,మన మహతి న్యూస్ :**టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈరోజు డిల్లీ నుండి హైదరాబాద్ తిరిగి వచ్చారు. సికింద్రబాద్ స్టేషన్ లో దిగిన సందర్భం లో జగ్గారెడ్డి ని చూసిన రైల్వే కూలీలు అభిమానం తో జగ్గారెడ్డి తో గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా రైల్వే కూలీలతో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# శ్రీవిద్య సుధాకర్ నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఆర్ డి ఓ రమేష్ రాథోడ్,వీ ఎన్ నాయక్, ఎమ్మార్వో కొమ్మి, సీఈవో రాజేష్, రాజు నాయక్, గోవర్ధన్







**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 28 న్యూస్** హనుమకొండ జిల్లా ఉషోదయ కాలనీ రోడ్ నెంబర్ 17 లో ఈరోజు ఘనంగా లావుడియా విజయ హేమ నాయక్ కుమార్తె శ్రీవిద్య గుగులోతు మంజుల సుందర్ కుమారుడు సుధాకర్ ఎంగేజ్మెంట్ కు హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ వేలేరు ఎమ్మార్వో కొమ్మి, టి ఇ ఎన్ జి ఎస్ సంఘ నాయకులు రెవెన్యూ డిపార్ట్మెంట్ తారాబాయి,లావుడియా శారద రాము నాయక్, బాలు నాయక్, చాందీ దాసు నాయక్, విజయ రఘురాం, లావుడియా వనిత గోవర్ధన్, కళ్యాణ్, శ్రవణ్ కుమార్, విజయ హేమ నాయక్, శ్రీకాంత్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, సెవాగ్, సునీత సునీల్, కల్పన గోపాల్, కిషన్ నాయక్, శ్రవణ్ కుమార్, వెంకన్న,రవి, అమ్రు నాయక్, రాజారాం, గులాబ్ సింగ్, రవినాథ్, ధరమ్ సింగ్, రాహుల్, వెంకటేష్, నారాయణ సింగ్, జట్ మాల్, ప్రమోద్, బాలాజీ, జైపాల్ ఆనంద రవి నాయక్, రజిత రాజన్న, వసంత చీమన్ నాయక్,మమత సరిత, సునీత హనుమంతు, వేణు, కిరణ్, గణేష్, సంతోష్,సంజీవ్, గణేష్, సందీప్, సంతోష్,ఉదయ్ సింగ్, చీమన్ నాయక్, గణపతి, కరణ్, రమేష్, మొదలైన రాజకీయ నాయకులు కుల సంఘాల నాయకులు ఉద్యోగస్తులు వివిధ డిపార్ట్మెంట్ నుండి వచ్చి శ్రీవిద్య సుధాకర్ ను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

# తాటిపల్లి హోటల్‌లో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** వసుంధర షాపింగ్ మాల్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, శ్రీకర హాస్పిటల్ వైద్యులచే ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం మార్చి 1, 2026 ఆదివారం తాటిపల్లి హోటల్‌లో నిర్వహించనున్నారు.ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి వంటి సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తాటిపల్లి శంకర్ బాబు, శేఖర్, అత్తులూరి ఉమా మహేశ్వరావు, లగడపాటి రమేష్ చంద్, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ ఫౌండర్ బాలు, గునిపాటి ఆనంద్, బోగ నారాయణ విజ్ఞప్తి చేశారు.

మన మహతి న్యూస్
ఆదివారం, మార్చి 01, 2026
manamahatinews.com

# బాలమేళాలో రాజాపురం పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**మన మహతి న్యూస్ పాల్వంచ** రాజాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సమూహ స్థాయి బాలమేళాలో అద్భుత ప్రతిభ కనబరిచి మూడు బహుమతులు సాధించారు. వి. విరుక్ష (మొదటి తరగతి) మొదటి బహుమతి, కె. స్మైలిక (ఐదవ తరగతి) మొదటి బహుమతి, వి. మనన్య రామ్ (రెండవ తరగతి) రెండవ బహుమతి సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఉపాధ్యాయులు రాంప్రసాద్, రాంబాబు సమర్థ మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పాఠశాల వర్గాలు తెలిపారు. విశేష కృషి చేసిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ వజ్జ రామకృష్ణ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు అభినందించారు. ఇలాగే మరిన్ని విజయాలు సాధిస్తూ పాఠశాల ఖ్యాతిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి**
నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరించిన సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ లక్ష్మీదేవిపల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం డి.చిన్న రామ్మూర్తి అద్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు ఇందిరమ్మ, శ్రీశైలం ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ నిత్య జీవితంలో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు వివరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాద్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కేయు హాస్టల్ అవినీతిపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణ వెయ్యాలి... ఎస్ఎఫ్ఐ




**హనుమకొండ జిల్లా 28 న్యూస్** కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ మరియు కామన్ మెస్ నిర్వహణకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశాలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మెస్ బిల్లుల లెక్కలు, వాస్తవ హాజరు సంఖ్య, టెండర్ విధానం మరియు బిల్లుల ఆమోద ప్రక్రియలో సంబంధిత మెస్సుల జాయింట్ డైరెక్టర్ల అందరి సంతకాల లేకుండానే బిల్లులు ఫైనల చేసిన అంశంపై సందేహాలు ఉన్నాయి. నియమించిన కమిటీ పరిగణనలోకి తీసుకొని విచారణ చేసిన యూనివర్సిటీని అవినీతిపరుల చేతుల నుంచి కాపాడాలని అవినీతిపై ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ వెయ్యాలని ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్. ప్రతాప్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బీరెడ్డి జశ్వంత్, సాయి నాయుడు, రాహుల్ ఉన్నారు

# వాహనదారులకు అలర్ట్.. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** నగరంలోని అత్యంత రద్దీ ప్రాంత మైన జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ కూడళ్ల వద్ద ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణ పనులకు శుక్రవారం ముగ్ధా జంక్షన్ వద్ద భూమి పూజ నిర్వహించారు. ఈ భారీ నిర్మాణ పనుల నేపథ్యంలో (శనివారం) నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు (ఞఙటటఱఛ తీవర్‌తీఱమ్ఱశీఅం) అమలులోకి వచ్చాయి. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశారు ట్రాఫిక్ పోలీసులు. ముఖ్యమైన ట్రాఫిక్ మళ్లింపులు ఇవే: భారీ మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్న సమయంలో సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేశారు. ముఖ్యంగా సాగర్ సొసైటీ, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ (గేట్-1), ముగ్ధా జంక్షన్ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నెం.1 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లేవారు.. రోడ్ నెం.10 క్యాన్సర్ హాస్పిటల్ అగ్రసేన్ ఐలాండ్ భారతీయ విద్యా భవన్ మీదుగా వెళ్లాలి. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ వైపు వెళ్లేవారు విరించి హాస్పిటల్ రోడ్ 12 జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి అగ్రసేన్ ఐలాండ్ ద్వారా వెళ్లాలి. నుంచి శ్రీనగర్ కాలనీ, సాగర్ సొసైటీ, ఇందిరానగర్, లేబర్ అడ్డా మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్లాలి. జూబ్లీహిల్స్ రోడ్ నెం 36/45 నుంచి చీఖీజా వైపు వెళ్లే వాహనాలు ఇందిరానగర్, శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రయాణ సమయం పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు. రద్దీ సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నన్ను చంపేందుకు ప్రయత్నం చేశారు.. మంత్రి వాకిటి శ్రీహరి సంచలన కామెంట్స్



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కట్టంగూర్, ఫిబ్రవరి 28 : పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామలా శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. కాలనీలో తాగునీరు. రహదారులు, విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జీపీఓ అల్లావుద్దీన్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, కాలనీ వాసులు పాల్గొన్నారు. తెలంగాణ పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంచలన కామెంట్స్ చేశారు. తనను చంపేందుకు ప్రత్య ర్థులు కుట్రలు చేశారని హాట్ కామెంట్స్ చేశారు. వారి తాటాకు చప్పుళ్లతు కాను బయపడే ప్రసక్తి లేదని అన్నారు. మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలో శుక్రవారం (ఫిబ్రవరి 27) పర్యటించిన మంత్రి శ్రీహరి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.3.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ శంకుస్థాపన చేశారు. కొందరు తాను చేస్తున్న అభివృద్ధి తట్టుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. టెండర్లకు వెళ్లిన పనులను కూడా మధ్యలో ఆపివేయిస్తూ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఫైరయ్యారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం కృషి చేయకపోతే ఈ భూమ్మీద బతికి దండగా అని వ్యాఖ్యనించారు. గొప్పగా బతకడం అంటే జల్సాలు చేయడం కాదు అని చెప్పుకొచ్చారు. తనపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని.. అయినా సరే ప్రజల అండదండలు ఉన్నంతవరకు ఎవరికి భయపడబోనని వెల్లడించారు.'అడుగడుగునా ఇబ్బందులు

# అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అంది ంచేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే కొత్త పథకాలు అమలు చేస్తోంది. తాజాగా.. తెలంగాణను పోషకలోప రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ బడుల్లో చదివే చిన్న పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేసే ందుకు రెడీ అవుతోంది. ఈ మేరకు తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. త్వరలో ప్రయో గాత్మక ప్రాజెక్టు ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశిం చారు. మారుమూల జిల్లాలు, ఏజెన్సీల్లోని కౌమార బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు అదనపు పోషకాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే ందుకు ప్రతిపాదనలు రెడీ చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈనెల 20న తెలంగాణ బడ్జెట్ ప్రవే శపెట్టనున్న నేపథ్యంలో శుక్రవారం (ఫిబ్రవరి 27) శిశు సంక్షే మశాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషనర్ శ్రుతి ఓజాతో కలిసి బడ్జెట్ కేటాయింపులు, అమ లవుతున్న పథకాలు, ఖర్చులు, చేపట్టే కార్యక్రమాలపై జిల్లా సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహి ంచారు. తెలంగాణలో కొత్తగా 2,199 అంగన్‌వాడీలకు కొత్త భవ నాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నారు. మిగతా భవనాలు వెం టనే పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. సాక్ష్యం అంగన్‌వాడీలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నా మని వెల్లడించారు. ములుగు జిల్లాలో ప్రయోగాత్మక ప్రాజెక్టులో భాగంగా అంగన్వాడీలకు వచ్చే చిన్నారులకు పాలు అందిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీ ఫుడ్స్ ఛైర్మన్ ఫహీం, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం భూదాన్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



**ఖమ్మం :** నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదం ప్రస్తుతం తెలంగాణలో హాట్ టాపిక్ మారింది. ఈనెల 24న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్కడి పేదల నిర్మాణాలను నేలమట్టం చేశారు. వందలాది ఇళ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అవి ప్రభుత్వ భూములని కొందరు రాజకీయ నాయకులు, దళారులు పేదల నుంచి డబ్బులు తీసుకొని అక్రమంగా ఈ స్థలాలను అంటగట్టారని అధికారులు ఆరోపిస్తున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం సామాన్లు సర్దుకోవడానికి సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని బాధితులు రోదిస్తున్నారు. వారికి అండగా ప్రతిపక్షాలు నిలుస్తున్నాయి. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఫైరవుతున్నారు. ఈ నేపథ్యంలో వినోబాభావే నగర్ లో ఇళ్ల తొలగింపుతో గూడు కోల్పోయిన వారికి అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు సీఎం రేవంత్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో ఈ విషయంపై చర్చించారు. తొలగించిన ఇళ్ల వారీగా సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి నివేదిక అందించాలని సీఎం ఆదేశించారు. అందులో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని సూచించారు. ఇక భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూశాఖ విచారణలో నకిలీపత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగుచూశాయి. దీంతో పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వెలుగుమట్లలో అక్రమ నిర్మాణాల తొలగింపుతో రూ.250 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆదేశాలతో కూల్చివేత సమయంలో చేపట్టిన పంచనామా ప్రకారం అధికారులు సర్వే చేపడుతున్నారు. ప్రస్తుతం 100 కుటుంబాల సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లు కోల్పోయిన వారిలో ఖమ్మం స్థానికులు ఎంత మంది..? ఇతర జిల్లాలకు చెందిన వారు ఎందరు ఉన్నారనే లెక్కలు బయటకు తీస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే స్థోమత ఉందా, వారికి ఆస్తులు ఉన్నాయా వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాల వారీగా అర్హులను గుర్తించి వారికి ఎక్కడికక్కడ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

# మావోయిస్టు రహితంగా తెలంగాణ - గ్రేహౌండ్స్ ఎస్ఐబీ ఇక కనుమరుగు!



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
రాష్ట్రంలో మావోలే లేరని చెబుతున్నప్పుడు వారికోసమే పెట్టిన వ్యవస్థల అవసరం ఏముంటుందని ఇటీవల జరిగిన ఓ హైలెవల్ మీటింగ్‌లో ప్రభుత్వం ప్రశ్నించినట్లుగా సమాచారం. మరో పక్క వామపక్ష తీవ్రవాదంపై పోరాడేందుకు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విభాగాలను రద్దు చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసినట్లుగా తెలుస్తోంది. గ్రే హౌండ్స్ విభాగ రూపశిల్పి వ్యాస్ : బంగాల్‌లోని నక్సల్ బరిలో పుట్టిన నక్సలైట్ ఉద్యమం ఉమ్మడి ఏపీలోని శ్రీకాకుళంలో ప్రవేశించి అనంతరం మిగతా ప్రాంతాలకు ముఖ్యంగా తెలంగాణకు విస్తరించింది. అనతి కాలంలోనే ఈ ఉద్యమం ప్రభుత్వానికే సవాలు విసిరే స్థాయికి చేరింది. గెరిల్లా దాడులతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వీరిని అదే తరహాలో ఎదుర్కోవాలన్న ఉద్దేశంతో అప్పటి ఐపీఎస్ అధికారి వ్యాస్ గ్రేహౌండ్స్ విభాగానికి రూపకల్పన చేశారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి సహకారంతో దాదాపు 700 ఎకరాల్లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మావోయిస్టులు అడవుల్లో ఉండి ఏ విధంగా దాడులు చేస్తారో అలానే ఎదురు దాడులు చేసేవిధంగా కమాండోలకు శిక్షణ ఇస్తారు. పోలీస్ శాఖలో కొత్తగా జాయిన్ అయిన వారిలో ఆసక్తి గల మెరికల్లాంటి వారికి కఠిన తర్ఫీదునిచ్చి కమెండోలుగా తీర్చిదిద్దుతారు. అడవుల్లోని ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ, ఆరు రోజుల పాటు మనగలిగేలా, రాత్రీపగలు అనే తేడాలేకుండా కనీసం 20 కిలోమీటర్లు నడవగలిగే విధంగా, ప్రత్యేక ఆయుధాలను ఉపయోగించే విధంగా ట్రైనింగ్ ఇస్తారు. గెరిల్లా యుద్ధతంత్రంలో గ్రేహౌండ్స్ పాటు పలు దేశాలకు చెందిన నిపుణులు గ్రేహౌండ్స్ పనితీరును పరిశీలించారు. ప్రాణాలనూ లెక్కచేయకుండా : ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఎంతో రిస్క్? చేసి ఇక్కడ పనిచేయాల్సి ఉంటుంది. అందువల్ల గ్రేహౌండ్స్‌లోకి వచ్చేవారికి ప్రత్యేక అలవెన్సులు ఇస్తారు. సివిల్ పోలీసులతో పోల్చుకుంటే సీఐ స్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అరవై శాతం, డీఎస్పీ ఆపై స్థాయివారికి 50 శాతం అధికంగా జీతభత్యాలను చెల్లిస్తారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం లాంటివి జరిగితే ఎంత ఖర్చయినా ప్రభుత్వమే ఆ మొత్తాన్ని భరిస్తుంది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com